## క్లుప్తంగా

### గ్రంథాలయం పూర్తిస్థాయి నిర్మాణానికి కృషిచేస్తాం



చిలుకూరులో నిర్మిస్తున్న గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

**చిలుకూరు :** మండల కేంద్రంలో నిర్మిస్తున్న బాపూజీ శాఖా గ్రంథాలయం పూర్తిస్థాయి నిర్మాణానికి తన వంతు కృషి చేస్తామని ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబు అన్నారు. శనివారం చిలుకూరులో నిర్మాణంలో ఉన్న గ్రంథాలయాన్ని వారు పరిశీలించి మాట్లాడారు. గ్రంథాలయం రెండో అంతస్తు నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. గ్రంథాలయం నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయం మాజీ చైర్మన్ అంబాల వెంకటి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీసంత్ రవిదాస్ జయంతి



రవిదాస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

**నేరేడుచర్ల :** సమతామూర్తి శ్రీసంత్ గురు రవిదాస్ జయంతిని నేరేడుచర్లలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవెల్లి అరుణ్, నాయకులు సైదులు, సాల్మన్‌రాజు, మచ్చ శ్రీను, జాను, విజయ్, వెంకటేష్, హుస్సేన్, పల్లయ్య, కరుణాకర్, వర్మ, సైదులు, సతీష్, సిద్ధూ, పవన్ తదితరులు ఉన్నారు.

### జిల్లా ప్రధాన కార్యదర్శిగా చంద్రయ్య



నియామకపత్రం అందుకుంటున్న చంద్రయ్య

**నేరేడుచర్ల :** ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ సూర్యాపేట జిల్లా కార్యదర్శిగా నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామానికి చెందిన చంద్రయ్య నియమితులయ్యారు. ఈమేరకు శనివారం సూర్యాపేటలో ఆ సంఘం జిల్లా ఇన్‌చార్జ్ తూరికంటి అంజయ్య చంద్రయ్యకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంఘం నాయకులు ఆంజనేయులు, బాలచంద్రు, గోపి తదితరులు ఉన్నారు.

### మిత్రునికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

**గరిడేపల్లి :** మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో సలిగంటి వీరయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. వీరయ్య కుమారుడు మధుసూదన్‌తో పాటు పదవ తరగతి కలిసి చదువుకున్న తోటి స్నేహితులు శనివారం రూ.39వేల ఆర్థికసాయం చేసి మధుసుదన్‌కు అండగా నిలిచారు. కార్యక్రమంలో పవన్, ఉపేందర్, విష్ణుమూర్తి, అరవిందాచారి, సాయికిరణ్, సంతోష్, సైదులు, సురేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### రెడ్డి నిత్యాన్నదాన సత్రం అధ్యక్షుడిగా వెంకటేశ్వరరెడ్డి



నూతన అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

**మఠంపల్లి :** మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో గల రెడ్డి నిత్యాన్నదాన సత్రం కమిటీ అధ్యక్షుడిగా మఠంపల్లి మండలంలోని పెదవీడుకు చెందిన సాముల వెంకటేశ్వరరెడ్డి నియమితులయ్యారు. శనివారం మట్టపల్లిలో జరిగిన సత్రం కమిటీ సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జనరల్ సెక్రటరీగా చిట్టెంరెడ్డి నాగిరెడ్డి, కోశాధికారిగా ఆరె వెంకటరెడ్డిని ఎన్నుకున్నారు. ఆ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను పలువురు నాయకులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సత్రం మాజీ అధ్యక్షుడు అన్నెం శౌరెడ్డి, మాజీ సెక్రటరీ కోటిరెడ్డి, నాయకులు త్రిపురం అంజన్‌రెడ్డి, సుంకి చౌదరిరెడ్డి, మధిర ప్రతాపరెడ్డి, కొణతం వెంకటరెడ్డి, శౌరెడ్డి, గుజ్జుల శ్రీనివాసరెడ్డి, సాముల మట్టారెడ్డి, మేళ్లచెరువు ఎంపీటీసీ సోమిరెడ్డి వెంకటరెడ్డి, సర్వారం పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా చెరువు మట్టి తరలింపు

- జాన్‌పహాడ్ చెరువులో తవ్వకాలు
- రాత్రి సమయంలో రవాణా
- చోద్యం చూస్తున్న అధికారులు



జాన్‌పహాడ్ చెరువు నుంచి మట్టిని తరలిస్తున్న టిప్పర్

**పాలకవీడు :** మండల పరిధిలోని జాన్‌పహాడ్ చెరువు మట్టిని రాత్రి సమయాల్లో అక్రమంగా టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. కోట్ల రూపాయలు విలువ చేసే చెరువు మట్టిని కొందరు వ్యాపారులు వారం రోజులుగా మిర్యాలగూడెం, నేరేడుచర్ల పరిధిలోని ఇటుక బట్టీలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో చెరువులో భారీగా గుంతలు ఏర్పడుతున్నాయని మత్స్యకారులు వాపోతున్నారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ, నీటిపారుదల, పోలీస్ యంత్రాంగం అక్రమ తవ్వకాలు, మట్టి తరలింపును అడ్డుకోలేకపోతున్నారని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారులతో అధికారులు కుమ్మక్కై మట్టిని తరలిస్తున్నారని ఆరోపిస్తున్నారు. మట్టిని పదుల సంఖ్యలో భారీ వాహనాలు అధిక లోడుతో రవాణా చేస్తుండడంతో రహదారులు ధ్వంసం అవుతున్నాయని అంటున్నారు.

**రాత్రి సమయంలో రావాణా..**

అయితే చెరువులో అక్రమ తవ్వకాలపై రెండు నెలల క్రితం చెరువు సొసైటీ మత్స్యకారులు గ్రామ పంచాయతీ కార్యదర్శి ద్వారా రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. రైతులు తమ పంట భూములకు తప్ప వ్యాపార అవసరాలకు చెరువు మట్టిని తరలిస్తే చర్యలు తీసుకుంటామని నీటి పారుదల అధికారులు గతంలో వ్యాపారులను హెచ్చరించారు. కాగా, ప్రస్తుతం చెరువులో నీరు లేక వట్టిపోవడంతో అక్రమార్కులు ఇదే అదునుగా భావించారు. భారీ యంత్రాల సహాయంతో రాత్రి సమయాల్లో ఇష్టానుసారంగా మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మట్టి తరలింపును అడ్డుకోవాలని మత్స్య సొసైటీ సభ్యులు, ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నేరేడుచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులు



నేరేడుచర్ల : పినాకిల్ పాఠశాలలో..

**నేరేడుచర్ల :** నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. ప్రజాప్రతినిధులు, అధికారుల వేషధారణలో అలరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, ఉపాధ్యాయులు నర్సకుమారి, పద్మావతి, సైదులు, రషీద్, శౌరీ, వెంకటేశ్వర్‌రావు, అన్నపూర్ణ, నర్సింహారావు, కళ్యాణి, భవాని, కృష్ణప్రసాద్, శ్రీనివాస్‌రావు, స్రవంతి, కల్పన, నగేష్, శ్రీనివాస్‌రెడ్డి, లాల్‌సహాయబ్, విజయలక్ష్మి, సరస్వతి, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

**నేరేడుచర్ల :** పట్టణంలోని పినాకిల్ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పినాకిల్ విద్యా సంస్థల చైర్మన్ మధార్, ఉపాధ్యాయులు ఉన్నారు.

**చిలుకూరు :** చిలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



చిలుకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**హుజూర్‌నగర్ :** పట్టణంలో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ రాంప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్‌టీ లైన్ ఏర్పాటు చేస్తున్నందున పట్టణంలోని రిజిస్ట్రేషన్ ఆఫీస్ ప్రాంతంలో ఉదయం 10 గటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ ఉండదని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

### ఘనంగా ప్రింటర్స్ డే వేడుకలు



జాన్ గుటెన్ బర్గ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కోదాడ ప్రింటర్స్ అసోసియేషన్ సభ్యులు

**కోదాడఅర్బన్ :** కోదాలోని బాలాజీనగర్‌లో శనివారం ప్రింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ప్రింటర్స్ డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్చుయంత్రం సృష్టికర్త జాన్ గుటెన్ బర్గ్ చిత్రపటానికి సంఘం సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రింటింగ్ మెటీరియల్‌కు పెరుగుతున్న ధరలతో నష్టపోతున్నామని, ప్రభుత్వాలు తమకు రాయితీ కల్పించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, శ్రీను, చంద్రారెడ్డి, రమేష్, శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, జీవన్, గోపాల్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

### సాగర్ నీటితో చెరువులు నింపాలి

**మునగాల :** సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి ఆయకట్టు పరిధిలోని ఎత్తిపోతల పథకాల ద్వారా చెరువులు, కుంటలు నింపాలని రైతు సంఘం జిల్లా నాయకుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కోరారు. శనివారం మునగాలలోని సీపీఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వేసవి ప్రారంభంలోనే ఎండలు తీవ్రంగా మండి పోతుండడంతో బోర్లు, బావులలో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని తెలిపారు. మరోపక్క మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో పలు గ్రామాలలో తాగునీటికి కటకట ఏర్పడిందని తెలిపారు. ఈ విషయమై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జోక్యం చేసుకొని నీటివిడుదలపై ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

### డీపీఆర్‌ఓకు స్వల్ప గాయాలు

**హుజూర్‌నగర్ :** చింతలపాలెం మండలం నక్కగూడెంలో లిఫ్ట్ పునరుద్ధరణ శంఖుస్థాపన పనులు ముగించుకుని మంత్రులు భట్టి, ఉత్తమ్, కోమటిరెడ్డి కాన్వాయ్‌లో వార్త సేకరణకు దొండపాడు వెళుతున్న డీపీఆర్‌ఓ రమేష్ కారును ఆగ్రామ శివారులో ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. దీంతో సడన్ బ్రేక్ వేయడంతో డీపీఆర్‌కు కారులో అద్దం తగిలి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే ఆయనను స్థానిక పరిశ్రమ ఆస్పత్రిలో చికిత్స చేయించారు.

### బహుమతులు అందజేత

**చిలుకూరు :** మండల కేంద్రంలో నిర్మించిన శ్రీగోపయ్య సమేత లక్ష్మీతిరుపతమ్మ కల్యాణ మహోత్సవం సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలోశనివారం కోలాట ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు ప్రారంభించారు. ఆదివారం అమ్మవారికి బోనాలు సమర్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### పంటలను కాపాడాలి

**నడిగూడెం :** సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసి కాలువ కింద పొట్ట దశలో ఉన్న పంటను కాపాడాలని రైతు సంఘం సీనియర్ నాయకుడు ఏనుగుల వీరాంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం నడిగూడెం మండల పరిధిలోని రామాపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగర్ నీటితో చెరువులను నింపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలి

**హుజూర్‌నగర్‌రూరల్ :** అర్హులైన కుటుంబాలను ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు. శనివారం హుజూర్‌నగర్ మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో సీపీఎం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా ప్రత్యేక అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో మండల కమిటీ సభ్యులు చింతకుంట్ల వీరయ్య, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, చందాల భిక్షం, మాధవరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఉత్తమ్ చిత్రపటానికి పాలాభిషేకం

**హుజూర్‌నగర్ :** పట్టణంలోని క్రైస్తవ శ్మశాన వాటికలో అభివృద్ధి పనులకు రూ.50 లక్షలు మంజూరు చేయించిన మంత్రి ఉత్తమ్ చిత్రపటానికి యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకటరత్నం, మీసా దేవసహాయం, మేడి పాల్, అమోస్, పీటర్ హనోక్, రవికాంత్, ధనపాల్, ఇస్సాక్, ఆశీర్వాదం, రాజారావు, ఏసుబు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలి

**మఠంపల్లి :** వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు భూక్యా పాండునాయక్ కోరారు. శనివారం మఠంపల్లిలోని సీపీఎం కార్యాలయంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో ఇప్పటికే తాగునీరు దొరకని పరిస్థితి దాపురించిందన్నారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాలలో నీటి ఎద్దడిపై ఎలాంటి ప్రకటన ప్రభుత్వం చేయకపోవడం శోచనీయమన్నారు. సమావేశంలో సీపీఎం సీనియర్ నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి మండల కార్యదర్శి బాలునాయక్, నాయకులు రన్‌మియా, రాము, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

### ముగిసిన అఖండ హరేరామ నామ సంకీర్తన



హరేరామ నామ సంకీర్తనలో పాల్గొన్న భక్తులు

**మునగాల :** మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర హనుమాన్ దేవాలయ 64వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన 72 గంటల అఖండ హరేరామ నామ సంకీర్తన శనివారం ముగిసింది. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ తూముల వీరస్వామి, ప్రధాన కార్యదర్శి గంధం అంజయ్య తెలిపారు.

### ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న సంతోష్‌రెడ్డి

**మోతె :** మండలంలోని సిరికొండ గ్రామంలో శనివారం నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజల తాగు నీటి సౌకర్యం కోసం కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించినట్లు తెలిపారు.

**సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన**

మండలంలోని భక్లతండాలో ఎన్‌ఆర్‌ఈజీఎస్, ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

### ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలి

**హుజూర్‌నగర్ :** విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు తాటికొండ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో 9,10వ తరగతి విద్యార్థినులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. ఎస్‌ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షుడు షేక్ ముస్తఫా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం లతీఫ్, కాంగ్రెస్ మహిళా సేవాదళ్ జిల్లా అధ్యక్షురాలు శకుంతల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**మునగాల :** మండలంలోని తాడువాయి గ్రామానికి చెందిన చిర్రా శిరీష, బానోతు సంధ్యలకు ప్రభుత్వం నుంచి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, వి.ఆంజనేయులు, వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య శనివారం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

### నిత్యావసర సరుకుల అందజేత

**మునగాల :** మండలంలోని విజయరాఘవపురంలో విశ్రాంత బ్యాంకు మేనేజర్, గ్రామీణ ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి కంకణాల మధు ప్రతినెల తనకొచ్చే ఫించన్‌లోని కొంత మొత్తాన్ని గ్రామంలోని పదిమంది నిరుపేదలకు నిత్యావసర సరుకులు, బియ్యం అందజేసే కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా శనివారం పేదలను గుర్తించి వారికి నెలకు సరిపడ బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు.

## మంత్రులకు ఘన స్వాగతం



ఇన్నోవేరా లైఫ్ సైన్సెస్ పరిశ్రమ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు



దొండపాడులో మంత్రులను గజమాలతో సన్మానిస్తున్న గ్రామ ప్రజలు

**హుజూర్‌నగర్ :** నియోజకవర్గంలో అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు శనివారం మేళ్లచెరువులోని మైహోం సిమెంట్ పరిశ్రమ వద్ద హెలికాప్టర్‌లో దిగిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలకు జిల్లా అధికార యాత్రంగం, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సిమెంట్ పరిశ్రమ అధికారులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సన్మానించారు. అనంతరం దొండపాడు వెళ్లిన మంత్రులకు ఆ గ్రామ శివారులో గజమాలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఇన్నోవేరా లైఫ్ సైన్సెస్ పరిశ్రమ నిర్మాణానికి శంకుస్థాపన**

**హుజూర్‌నగర్ :** చింతలపాలెం మండలంలోని దొండపాడు శివారులో రూ.400 కోట్లతో చేపట్టిన ఇన్నోవేరా లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ నిర్మాణ పనులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలతో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పరిశ్రమ యాజమాన్యం, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతం.. స్వామివారి కల్యాణం



మోతె : సిరికొండలో లక్ష్మీనరసింహస్వామి పల్లకీసేవ నిర్వహిస్తున్న భక్తులు



మఠంపల్లి : చౌటపల్లిలో శ్రీవేణుగోపాలస్వామి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

**మఠంపల్లి :** మండలంలోని చౌటపల్లిలో గల శ్రీరుక్మిణీసత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి తిరుకల్యాణాన్ని శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీస్వామిఅమ్మవార్లను నూతన వధూవరులుగా అందంగా అలంకరించి ఎదుర్కోళ్ల మహోత్సవం నిర్వహించారు. కల్యాణతంతులో భాగంగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షాభందనం, రుత్విగ్వరణం, పంచగవ్యప్రాశన, మదుపర్కపూజ, మాంగల్యధారణను తలంబ్రాలతో వైభవంగా నిర్వహించారు. కాగా ఆదివారం రథోత్సవం నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సింగారపు సైదులు, ఈఓ లక్ష్మణ్‌రావు తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు నరగిరినాథుని రామక్రిష్ణమాచార్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

**సిరికొండలో శ్రీలక్ష్మీనర్సింహస్వామి కల్యాణం**

**మోతె :** మండలంలోని సిరికొండ గ్రామంలో శనివారం శ్రీలక్ష్మీనర్సింహస్వామి కల్యాణాన్ని వేద పండితులు శ్రీమాన్ నర్సింహాచార్యుల వేద మంత్రోత్సవాల నడుమ వైభవంగా నిర్వహించారు. కల్యాణం అనంతరం స్వామివారిని పల్లకీలో ఊరేగించారు. కార్యక్రమంలో ధర్మకర్త మండలి సభ్యులు దామిడి గోపాల్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పురుషోత్తంరెడ్డి, సతీష్‌బాబు, మహేందర్‌రెడ్డి, సైదులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**వైభవంగా శ్రీవేణుగోపాలస్వామి కల్యాణం**

**గరిడేపల్లి :** మండలంలోని పొనుగోడు గ్రామంలో శ్రీ రుక్మిణీసత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి కల్యాణాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలో స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కె.మహేందర్‌కుమార్, పరిశీలకులు రమేష్, మేనేజర్ కొంకపాక ధనుంజయశాస్త్రి, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేస్తే సమాజంలో గుర్తింపు



ఎంపీడీఓ ఈదయ్యను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

**చిలుకూరు :** చిలుకూరు ఎంపీడీఓ ఈదయ్య బదిలీపై వెళ్తున్న సందర్భంగా చిలుకూరు మండల గ్రామ పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో శనివారం ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈదయ్యను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సహజమని ఎక్కడ పనిచేసినా అంకిత భావంతో పని చేస్తే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి



విద్యార్థులకు పలు అంశాలను వివరిస్తున్న సాంబశివరావు

**కోదాడరూరల్:** విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని తెలంగాణ మానవ వికాస వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సాంబశివరావు అన్నారు. శనివారం కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండలో గల తేజవిద్యాలయ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాల్లో భాగంగా నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. విద్యార్థులు సైన్స్‌పై పూర్తి పట్టుసాధించాలని, సైన్స్ ఉపయోగాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. అదే విధంగా పాఠశాల స్థాయి నుండే ప్రశ్నించే తత్వం, చేసే ప్రతిపని కారణాలను తెలుసుకునేందుకు ప్రయత్నించాలని తెలిపారు. ఈ సందర్భంగా పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగిస్తు వారి అడిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమాసోమిరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ వేణుగోపాల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## పోలీస్‌స్టేషన్‌కు చేరిన ఇంటర్ ప్రశ్నపత్రాలు

**నేరేడుచర్ల :** ఈనెల 28వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరగనున్నాయి. శనివారం ఇంటర్ ప్రశ్నప్రతాలను అధికారులు భద్రత నడుమ నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌కు చేర్చారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా ఇంటర్మీడియట్ పరీక్షల బోర్డు సభ్యుడు లక్ష్మయ్య.. అధికారులు, పోలీసుల సమక్షంలో ప్రశ్నపత్రాలను ట్రంక్ పెట్టెలో భద్రపరిచి పోలీస్ లాకర్లలో ఉంచారు. కార్యక్రమంలో చీఫ్ సుపరింటెండెంట్ మాధవి, డిపార్ట్‌మెంటు ఆఫీసర్ వీరయ్య, రూట్ ఆఫీసర్ డాక్టర్ సతీష్, ఉపేందర్, శ్రీను, పోలీసులు ఉన్నారు.

### వైభవంగా ధ్వజారోహణం



ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకులు

**హుజూర్‌నగర్ :** పట్టణంలోని ఫణిగిరి గుట్టపై సీతారామచంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ధ్వజారోహణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వేకువజామున గరుడ పఠానికి పూజలు చేసి ధ్వజస్తంభానికి అలంకరించారు. గుహలోని స్వయం వ్యక్త సీతారామచంద్రస్వామి వారిని పూలమాలలతో విశేషంగా అలంకరించారు. విశ్వక్సేన అరాధన, అగ్ని ప్రతిష్ట, ప్రబోధిక తదితర పూజలు చేశారు. ధ్వజస్తంభానికి అలంకరించిన గరుడ పటానికి షోడశోపచార పూజలు జరిపారు. కార్యక్రమంలో ఈఓ కొండారెడ్డి, స్థానాచార్యులు దామోదరాచార్యులు అర్చకులు నరసింహాచార్యులు, మోహనాకృష్ణమాచార్యులు భక్తులు పాల్గొన్నారు.



కోదాడలో కోర్టు భవన నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే



కోదాడలో ప్రారంభించిన అదనపు కోర్టులో తొలి కేసును పరిశీలిస్తున్న ఇన్‌చార్జ్ జడ్జి



హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు స్వాగతం పలుకుతున్న ఎస్పీ రాహుల్ హెగ్డే, కలెక్టర్ వెంకట్రావు